క్లుప్తంగా

పేదలందరికీ ఇళ్లు ఇవ్వాలి

సీపీఎం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్



సమావేశంలో మాట్లాడుతున్న శశిధర్

మద్దూరు(హుస్నాబాద్): ప్రభుత్వం ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు, ఇండ్ల స్థలాలు ఇవ్వాలని గృహలక్ష్మి పథకం మూడు లక్షల నుంచి ఐదు లక్షలకు పెంచాలని సీపీఎం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ అన్నారు. గురువారం దూల్మిట్ట మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తలతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బీజేపీ ప్రభుత్వం ప్రజల మధ్య కులాలు, మతాల పేరుతో చిచ్చు పెడుతూ ప్రజా సమస్యలను గాలికొదిలేశారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్యకర్తలు ప్రజా ఉద్యమాలకు సిద్ధం కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు చొప్పరి రవికుమార్ పాల్గొన్నారు.

చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని ధర్నా



ధర్నా చేస్తున్న బీడీ కార్మికులు

దుబ్బాక: బీడి కార్మికులను ఇబ్బందికికి గురి చేస్తున్న దేశాయి బీడీ కంపెనీలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలంటూ గురువారం తహసీల్దార్ కార్యాలయం ఎదుట సీఐటీయూ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ సలీం మియ్యాకు వినతి పత్రం అందజేశారు. టేకేదారులు ప్రతీ నెల కార్మికులకు ఆకు, తంబాకుతో పాటు స్నాక్స్ ప్యాకెట్లు ఇచ్చి వాటిని అమ్మి రూ. 300 నుంచి 500 తీసుకురావాలని ఒత్తిడి చేయడం సరి కాదని బీడీ అండ్ సిగర్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి గొడ్డుబర్ల భాస్కర్ అన్నారు. గత రెండు నెలలుగా దేశాయి బీడీ కంపెనీ వారు పిటార కంపెని పేరుతో సరఫరా చేసిన స్నాక్స్‌తిని చిన్న పిల్లలు ఆసుపత్రుల పాలయ్యారని ఆరోపించారు. పిటార కంపెనీ తినుబండారాల అమ్మకాలను తక్షణమే నిలిపివేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో లలిత, పద్మ, వెంటక లక్ష్మీ, రాధ, విజయ, శారధ, తదితరులున్నారు.

బాలాజీ ఆలయంలో శ్రీవారి పవిత్రోత్సవాలు



వేంకటేశ్వరస్వామి, అమ్మవారికి పూజలు

దుబ్బాకటౌన్: తెలంగాణ తిరుపతిగా ప్రసిద్ధిగాంచిన దుబ్బాక పట్టణంలోని పద్మావతి సహిత బాలాజీ ఆలయంలో శ్రీవారి పవిత్రోత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఆలయంలో వేంకటేశ్వర స్వామి నిజరూప దర్శనం కనుల పండువగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో నిత్య హోమం, స్వామి వారికి అమ్మవారికి పవిత్ర మాలల సమర్పణను వేదపండితులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. విష్ణు సాహస్ర నామ పారాయణం, పంచ సూక్త హోమం, తీర్థ ప్రసాద వితరణ నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు లక్ష్మీనర్సింహ్మాచార్యులు తెలిపారు. పవిత్రోత్సవాల సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి స్వామి వారిని దర్శించుకొని తమ మొక్కులు తీర్చుకున్నారు.

అర్హులందరికీ సంక్షేమ పథకాలు



మహిళ సమస్య వింటున్న సునీతారెడ్డి

శివ్వంపేట(నర్సాపూర్): అర్హులందరికి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అందుతాయని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతాలక్ష్మారెడ్డి అన్నారు. గురువారం ఆమె స్వగ్రామమైన గోమారంలో వివిధ ప్రాంతాలకు చెందిన ప్రజాప్రతినిధులు, నాయకులు కలిసి పలు అంశాల గురించి చర్చించారు. అన్ని వర్గాల కోసం ప్రవేశపెట్టిన పథకాలు లబ్ధిపొందాల్సిన అవసరం ఉందన్నారు. సొంత స్థలాల్లో ఇళ్లు నిర్మించుకునేందుకు అవసరమైన నిధులు త్వరలోనే మంజూరు అవుతాయన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు హన్మంత్‌రెడ్డి, లాయక్, వీరేష, లక్ష్మణ్, భిక్షపతిరెడ్డి, మహిపాల్‌రెడ్డి, ఆంజనేయులు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

గ్రామ గ్రామాన పల్లె ప్రగతి



పారిశుధ్య కార్మికులకు నూతన వస్త్రాలు అందజేత



హుస్నాబాద్‌రూరల్: పంచాయతీ కార్మికులను సన్మానిస్తున్న ఎంపీపీ మానస



కొండపాక: కుకునూరుపల్లిలో కార్మికులను సన్మానిస్తున్న ప్రత్యేకాధికారి వీరరాజు



కోహెడలో సన్మానిస్తున్న సర్పంచ్ నవ్య



సిద్దిపేటరూరల్: గుర్రాలగొందిలో జెండా ఆవిష్కరణ చేస్తున్న దృశ్యం



అక్కారంలో గ్రామ పంచాయతీ సిబ్బందిని సన్మానిస్తున్న దృశ్యం



గజ్వేల్‌రూరల్: మాట్లాడుతున్న ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



వర్గల్‌లో పంచాయతీ కార్మికురాలిని సన్మానిస్తున్న ఉపసర్పంచ్ రమేశ్



చిన్నకోడూరు: పంచాయతీ సిబ్బందిని సన్మానించి, ప్రశంస పత్రాలు అందిస్తున్న దృశ్యం



రాయపోలు పంచాయతీలో కార్మికులను సన్మానిస్తున్న దృశ్యం



రసులాబాద్‌లో కార్మికులను సన్మానిస్తున్న సర్పంచ్ స్వామి

మిరుదొడ్డి(దుబ్బాక): దశాబ్ది ఉత్సవాల సందర్భంగా మిరుదొడ్డి, అక్బర్‌పేట-భూంపల్లి మండల పరిధిలోని అన్ని గ్రామాల్లో గురువారం పల్లె ప్రగతి దినోత్సవం నిర్వహించారు. ఎంపీపీ గజ్జెల సాయిలు, జెడ్పీటీసీ సూ కూరి లక్ష్మీలింగం, కో ఆప్షన్ మెంబర్ ఎండీ అహ్మద్, సర్పం చుల ఫోరం మండల అధ్యక్షుడు తుమ్మల బాల్‌రాజు, సర్పంచులు రాములు, యాదగిరి, బాల్‌నర్సింహు లు, ఎంపీటీసీలు సుతారి నర్సింహులు, లక్ష్మి పాల్గొన్నారు.

సిద్దిపేటరూరల్: నారాయణరావుపేట, సిద్దిపేట రూరల్‌లో ర్యాలీలు నిర్వహించారు.

రాయపోలు(దుబ్బాక): దౌల్తాబాద్, రాయపోలు మండలాల్లోని పారిశుద్ధ్య కార్మికులకు ఆయా పంచాయతీ పాలకమండలి సభ్యులు, అధికారులు సత్కారం చేశారు.

కొమురవెల్లి(సిద్దిపేట): గ్రామ పంచాయతీ నుంచి పల్లె ప్రగతిలో చేపట్టిన నర్సరీ, క్రీడా ప్రాంగణాల వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం జాతీయ జెండ ఆవిష్కరించారు.

అక్కన్నపేట(హుస్నాబాద్): ప్రతీ గ్రామాన్ని అభివృద్ధి చేయడమే సీఎం కేసీఆర్ లక్ష్యమని ఎంపీపీ మాలోతు లక్ష్మీ అన్నారు. కరివేద ప్రమీల, కూస శ్రీలత, మాలోతు నానునాయక్, పంచాయతీ కార్యదర్శులు మహేశ్వర్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

హుస్నాబాద్‌రూరల్‌లో..

హుస్నాబాద్‌రూరల్: పల్లె ప్రగతిలో పంచాయతీ కార్మికులే పునాదులని నిత్యం చెత్తను ఊడ్చి డంపింగ్ యార్డుకు తరలించడంలో వీరి సేవలు అమోగమని ఎంపీపీ లకావత్ మానస అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పిట్టల సంపత్, లావుడ్య స్వరూప, వంగ విజయలక్ష్మీ, దేవసాని సుశీల, తోడేటి రమేశ్, బాలస్వామి పాల్గొన్నారు.

కొండపాకలో..

కొండపాక(గజ్వేల్): కొండపాక, కుకునూరుపల్లి మండల వ్యాప్తంగా సర్పంచ్‌లు జాతీయ జెండాల ఆవిష్కరించారు.

కోహెడ(హుస్నాబాద్): 16 మంది కార్మికులను సర్పంచ్ పెరియాల నవ్య శాలువ కప్పి సన్మానించారు. కార్యక్రమంలో ప్యాక్స్ చైర్మన్ దేవేందర్ రావు, యాద అశోక్ పాల్గొన్నారు.

చిన్నకోడూరు(సిద్దిపేట): ఎంపీపీ మాణిక్యరెడ్డి, ఏఎంసీ చైర్మన్ వనిత, పీఏసీఎస్ చైర్మన్‌లు కనకరాజు, సదానందం గౌడ్, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

జగదేవ్‌పూర్(గజ్వేల్): జెడ్పీటీసీ సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పల్లె ప్రగతికోసం కృషి చేసిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ బాలేషంగౌడ్ పాల్గొన్నారు.

వర్గల్(గజ్వేల్): దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఎంపీడీఓ మేరీస్వర్ణకుమారి, ఎంపీపీ లత, ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

గజ్వేల్‌రూరల్: గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ పాలన సాగిస్తున్నారని గజ్వేల్ ఏఎంసీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పంచాయతీ కార్మికులకు సన్మానించారు.



పోతారం(జే): మాట్లాడుతున్న ఎంపీపీ మాలోతు లక్ష్మీ



మిరుదొడ్డిలో జాతీయ జెండాకు వందనం



జగదేవ్‌పూర్: పారిశుధ్య కార్మికులను సన్మానిస్తున్న అధికారులు



మర్రిముచ్చాలలో జెండా ఆవిష్కరిస్తున్న సర్పంచ్ పద్మ

ప్రగతి పథంలో పల్లెలు



పంచాయతీ భవనానికి భూమిపూజ చేసిన ఎమ్మెల్యే ముత్తిరెడ్డి, ఎంపీపీ కరుణాకర్

జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి

చేర్యాల(సిద్దిపేట): రాష్ట్రంలో పల్లెలు ప్రగతిపథంలో దూసుకుపోతున్నాయని జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అన్నారు. గురువారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండల పరిధిలోని శబాష్‌గూడెంలో నిర్వహించిన పల్లెప్రగతిలో ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్‌తో కలిసి పాల్గొన్నారు. గ్రామస్థులతో కలిసి ర్యాలీగా వెళ్లి ఎమ్మెల్యే జాతీయ జెండా ఆవిష్కరణలో పాల్గొన్నారు. అనంతరం రూ.20 లక్షల వ్యయంతో చేపడుతున్న నూతన గ్రామ పంచాయతీ భవనానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వాల పాలనలోని తెలంగాణ పల్లెలకు, స్వరాష్ట్రంలో సీఎం కేసీఆర్ పాలనలోని పల్లెలకు తేడా కళ్లకు కట్టినట్లు కనిపిస్తుందన్నారు. తండాలను గ్రామ పంచాయతీలుగా చేయడమే కాకుండా అన్ని గ్రామ పంచాయతీలకు నూతన భవనాల నిర్మాణం చేపడుతున్న ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ స్వప్నకిరణ్, మండల అధ్యక్షుడు అనంతుల మల్లేశం, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు పెడతల ఎల్లారెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు కిష్టయ్య, రాజు, కనకయ్య, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ నిర్మాణ సమస్య పరిష్కారం

హుస్నాబాద్‌రూరల్: హుస్నాబాద్ మండలం మహ్మదాపూర్‌లో మహాశండేశ్వరమాత ఆలయ నిర్మాణానికి నాలుగు నెలల కింద మంత్రి తన్నీరు హరీశ్‌రావు రూ.10 లక్షల నిధులు మంజూరు చేశారు. దేవాలయ నిర్మాణ స్థలం గురించి గ్రామంలో రెండు వర్గాలు ఏర్పడి ఎవరికి వారు తాము చూపిన స్థలంలోనే ఆలయం నిర్మించాలని కొందరు పట్టుబట్టడంతో గ్రామ సర్పంచ్ పిట్టల సంపత్ గ్రామ సభ నిర్వహించారు. ఆలయ నిర్మాణ స్థలం ఊరు శివారులోని సర్వే నంబరు 241లో నిర్మించాలని తీర్మాణం చేశారు. గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు కలెక్టర్ కూడా గ్రామ సభ తీర్మాణం మేరకు ఆలయం నిర్మించాలని ఉత్తర్వులు ఇచ్చారు. మరో వర్గం ఊరుకు దూరంగా లింగాల గుట్ట దగ్గర నిర్మించాలని పట్టుబట్టడంతో ఈ పంచాయతీ ఎమ్మెల్యే సతీష్‌కుమార్ దగ్గరకు చేరింది. ఆలయ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన ఎమ్మెల్యే సతీష్‌కుమార్ స్థల ఎంపిక విషయాన్ని దేవదాయశాఖ వారికి అప్పగించాడు. మే 15న గ్రామానికి వచ్చిన దేవదాయశాఖ మెదక్ జిల్లా అధికారులు గ్రామంలోని రెండు స్థలాలను పరిశీలించారు. దేవాలయం ఎటువైపు నిర్మించాలి, ఎక్కడ అయితే భక్తులకు అందుబాటులో ఉంటుందనే అంశాలను పరిశీలించారు. అనంతరం కలెక్టర్ ఇచ్చిన ఉత్తర్వులను పరిగణలోకి తీసుకొని ఊరు శివారులోని సర్వే నంబరు 241లో ఆలయం నిర్మించాలని దేవదాయశాఖ కమిషనర్ ఉత్తర్వులను జారీ చేసినట్లు సర్పంచ్ పిట్టల సంపత్ తెలిపారు.

డివిజన్ సాధన సమితి కమిటీ ఎన్నిక



ధ్రువీకరణ పత్రం చూపుతున్న రాములు

కొమురవెల్లి(సిద్దిపేట): చేర్యాల డివిజన్‌సాధన సమితి కొమురవెల్లి కమిటీని కొమురవెల్లి మండల కేంద్రంలో గురువారం జేఏసీ ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. మండల కన్వినర్‌గా పబ్బోజు రాములు, కో కన్వినర్ సనిది భాస్కర్, ముఖ్య సలహాదారుడిగా మేర్గు సుధాకర్ గౌడ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల జేఏసీ నాయకులు బుడిగే గురువయ్య గౌడ్, శెట్టిపల్లి సత్తిరెడ్డి, తాడూరి రవీందర్, నాగమల్ల శ్రీనివాస్, చెరుకు రమణారెడ్డి, బురుగు సత్తయ్య, పాల్గొన్నారు.

ప్రహరీ నిలిపివేయాలి



కదకాన్ని పూడ్చుతున్న గ్రామ పంచాయతీ సిబ్బంది

సాక్షి స్పందన

మద్దూరు(హుస్నాబాద్): గ్రామ పంచాయతీ బోరు చర్చి ప్రక్కన నిర్మిస్తున్న ప్రహరి నిలిపివేయలంటు సాక్షి దినపత్రికలో ప్రచురితమైన కథనానికి గ్రామ పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ స్పందించారు. గురువారం గ్రామ పంచాయతీ సిబ్బందితో కలిసి సంఘటన స్థలానికి చేరుకొని కదకాన్ని పూడ్చివేయించారు.

ట్రిపుల్ ఐటీ విద్యార్థిని అంత్యక్రియలు పూర్తి

కుటుంబాన్ని పరామర్శించిన ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి



విద్యార్థిని కుటుంబాన్ని ఓదార్చుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

కొండపాక(గజ్వేల్): కుకునూరుపల్లి మండలంలోని తిప్పారంలో ట్రిపుల్ ఐటీ విద్యార్థిని బూర లిఖిత అంత్యక్రియలు గురువారం రాత్రి అశ్రునయనాల మధ్య జరిగాయి. బూర రాజాగౌడ్ రేణుక దంపతుల పెద్ద కూతురు లిఖిత బాసరలోని ట్రిపుల్ ఐటీలో విద్యాభ్యాసం చేస్తూ బుధవారం ప్రమాదవ శాత్తు అర్ధరాత్రి మృతి చెందింది. దీంతో స్వగ్రామమైన తిప్పారంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఎఫ్‌డీసీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి విద్యార్థిని భౌతి కాయానికి నివాళులు అర్పించి అంత్యక్రియల్లో పాల్గొన్నారు. అనంతరం ఆయన ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కొండల్‌రెడ్డి, అహ్మద్, నర్సింలు, ఈశ్వరప్ప పాల్గొన్నారు.

నిరుపయోగంగా రైతు వేదికలు



జనగామ గ్రామ రైతు వేదిక

అక్కన్నపేట(హుస్నాబాద్): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన రైతు వేదికలు నిరుపయోగంగా మారాయి. అక్కన్నపేట మండల పరిధిలో 6 రైతు వేదికలను నిర్మించి, ప్రారంభించారు. దాదాపు 500మంది సామర్థ్యం గల రైతు వేదికలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం ఆశించిన స్థాయిలో ఫలితం లేక నిరుపయోగంగా మారాయి. ఖరీఫ్ సీజన్ ప్రారంభం కాగా రైతులకు సలహాలు, సూచనలతో కిటకిటలాడవల్సిన రైతు వేదికలు రైతుల్లేక విలవిల్లాడుతున్నాయి. అక్కన్నపేట, అంతక్కపేట, రామవరం, జనగామ గ్రామాల్లోని రైతు వేదికలో రెండు నెలలుగా సమావేశాలు నిర్వహించిన దాఖలాలు లేవని రైతులు చెబుతున్నారు. రైతులకు యాసంగి, ఖరీఫ్ పంటలపై సూచనలతో పాటు నూతన వ్యవసాయ పద్ధతులు, మార్కెట్ విధి విధానాలను తెలియజేసేలా రైతు వేదికలు ఉపయోగపడాలనేది ప్రభుత్వ ఆలోచన, కానీ ఆచరణలో మాత్రం ఉత్సవ విగ్రహాలుగా మారాయి. ఇప్పటికైనా ఇలాంటి వేదికలను రైతులు ఉపయోగించుకునేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని పలువురు రైతులు కోరుతున్నారు.

గోవులను సంరక్షించాలి

రామాయంపేట(మెదక్): గోహత్య నిషేద చట్టాన్ని పకడ్బందీగా అమలు పర్చాలని వీహెచ్‌పీ విభాగ్ సంఘటనా కార్యదర్శి పుట్టి మల్లేశం డిమాండ్ చేశారు. గురువారం సాయంత్రం భజరంగ్‌దళ్ ప్రతినిధులతో కలిసి గోవుల రక్షణకు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాజకీయాలకు స్వస్తిపలికి గోవులను సంరక్షించాలని డిమాండ్ చేశారు. గోహత్య నిషేధ చట్టాలను కఠినంగా అమలు పర్చాలన్నారు. కార్యక్రమంలో పట్టణ సంయోజక్ మాణిక్, ప్రఖండ గోరక్ష ప్రముఖ్ సురేశ్, ఇతర ప్రతినిధులు రోహిత్, భాను, శ్యాం, నరేశ్, జితేందర్, వెంకట్ పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

◆ నేటి నుంచి పాలిసెట్ కౌన్సెలింగ్

నంగునూరు(సిద్దిపేట): పాలిసెట్ కౌన్సెలింగ్ శుక్రవారం నుంచి నిర్వహిస్తామని రాజగోపాల్‌పేట పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సూర్యనారాయణ తెలిపారు. గురువారం ఆయన మాట్లాడుతూ ఆన్‌లైన్‌లో ఫీజు చెల్లించిన విద్యార్థులు వారికి కెటాయించిన సమయంలో ఒరిజినల్ సర్టిఫికేట్ల తోపాటు జిరాక్స్ కాపీలను తీసుకొని కౌన్సెలింగ్‌కు హాజరు కావాలన్నారు.

◆ ఆపదలో అండగా కౌన్సిలర్

దుబ్బాక: దుబ్బాక మున్సిపల్ పరిధిలోని చెల్లాపూర్ 2వ వార్డుకు చెందిన కంకణాల లక్ష్మయ్య ఇటీవల ఆత్మహత్య చేసుకుని మృతి చెందాడు. దీంతో చెల్లాపూర్ 3వ వార్డు కౌన్సిలర్ మట్ట మల్లారెడ్డి గురువారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.5 వేల ఆర్థిక సాయం చేశారు.

◆ వైద్య సిబ్బంది లేక ఇబ్బందులు

రాయపోలు(దుబ్బాక): రాయపోలు పీహెచ్‌సీలో వైద్య సిబ్బంది లేక రోగులు ఇబ్బంది పడుతున్నారు. స్థానిక వైద్యాధికారి సెలవుపై వెళ్లడంతో ఇతర సిబ్బంది సకాలంలో హాజరుకాకపోవడంతో రోగులకు వైద్యం అందించేవారు లేకుండా పోయారు. ఈ విషయంపై కొందరు రోగులు స్థానిక సర్పంచ్ మౌనిక రాజిరెడ్డి దృష్టికి తీసుకుపోయారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమస్య పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.

◆ స్వయంభూ రాజేశ్వరస్వామి కల్యాణం

హుస్నాబాద్‌రూరల్: పొట్లపల్లి స్వయంభూ రాజేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా గురువారం స్వామివారి కల్యాణం జరిపించారు. సామూహిక కుంకుమార్చనలు, ఎదురుకోళ్లు, పూర్ణహుతి, ఆశీర్వచనం నిర్వహించారు. వైస్ ఎంపీపీ దేవసాని నిర్మలనర్సింహారెడ్డి, సర్పంచ్ సుశీల, కానుగుల మోహన్, అర్చకులు వాసుదేవశర్మ, నర్సింహ శర్మలు పాల్గొన్నారు.

◆ బీఆర్ఎస్ కార్యక్రమంలా నిర్వహించడం సరికాదు

కోహెడ(హుస్నాబాద్): దశాబ్ది ఉత్సవాలను బీఆర్ఎస్ పోగ్రాంగా నిర్వహించడం సరికాదని బీజేపీ మండలాధ్యక్షుడు ఖమ్మం వెంకటేశం అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుతో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం పల్లెప్రగతికి 90 శాతం నిధులు మంజూరు చేసిందన్నారు. ప్రభుత్వ సొమ్ముతో బీఆర్ఎస్ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి ఉత్సవాల నిర్వహించడం శోచనియమన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యురాలు స్వరూప పాల్గొన్నారు.

◆ ముందస్తు అరెస్టులు బాధాకరం

ప్రశాంత్‌నగర్(సిద్దిపేట): రాష్ట్ర ఐటీ పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సిద్దిపేట పర్యటన సందర్భంగా కాంగ్రెస్ నాయకులను గురువారం ముందస్తుగా అదుపులోకి తీసుకున్నారు. రాష్ట్రంలో నియంత పాలన నడుస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. మంత్రుల పర్యటన ముగిసిన అనంతరం నాయకులను పోలీసులు విడిచిపెట్టారు.

◆ పేద కుటుంబానికి సాయం

దుబ్బాకటౌన్: భూంపల్లి అక్బర్‌పేట మండలం చిట్టాపూర్ గ్రామంకు చెందిన అవుసుల రాములు కుటుంబానికి దివంగత ఎమ్మెల్యే సోలిపేట రామలింగారెడ్డి కుటుంబం అండగా నిలిచింది. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మంతూరి శ్రీనివాస్, సత్యనారాయణ, రవి, యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

◆ ఆర్థిక సాయం

మద్దూరు(హుస్నాబాద్): దూల్మిట్ట మండలంలోని జాలపల్లి గ్రామానికి చెందిన బందారం ఎల్లయ్య అనే వ్యక్తి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు నాగపురి కిరణ్‌కుమార్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. రూ.10వేలు ఆర్థిక సాయం అందజేశారు. ఎంపీటీసీ చెట్కూరి కళ్యాణి కమాలకర్, తదితరులు పాల్గొన్నారు.

